


# మేకు – NAIL

దేవుని పరిశుద్ధ నామమునకు మహిమ కలుగును గాక!

*మూల వాక్యం:*

*యేసయ్య ను సిలువ వేయడానికి వాడిన మేకులు:* ***John(యోహాను సువార్త) 20:25***

గనుక తక్కిన శిష్యులు మేము ప్రభువును చూచితిమని అతనితో చెప్పగా అతడు **నేనాయన చేతులలో మేకుల గురుతును చూచి నా వ్రేలు ఆ మేకుల గురుతులో పెట్టి**, నా చెయ్యి ఆయన ప్రక్కలో ఉంచితేనే గాని నమ్మనే నమ్మనని వారితో చెప్పెను.

***ప్రభువు కొరకు వాడబడిన మేకులు:***

1. *సాక్ష్యపు మందిరమును నిలబెట్టుటకు వాడిన మేకులు:*

   ***Exodus(నిర్గమకాండము) 27:19*** మందిరసంబంధమైన సేవోపకరణములన్నియు **మేకులన్నియు ఆవరణపు మేకులన్నియు ఇత్తడివై యుండవలెను.**

2. *విశాల పరచిన గుడారము కొరకు దిగగొట్టబడిన మేకులు – ఆశీర్వాదమునకు సూచన:*

   ***Isaiah(యెషయా గ్రంథము) 54:2*** నీ గుడారపు స్థలమును విశాలపరచుము నీ నివాసస్థలముల తెరలు నిరాటంకముగ సాగనిమ్ము, నీ త్రాళ్లను పొడుగుచేయుము **నీ మేకులను దిగగొట్టుము.**

3. *శత్రువును అంతమొందించుటకు వాడబడిన మేకు:*

   ***Judges(న్యాయాధిపతులు) 4:21*** పిమ్మట హెబెరు భార్యయైన **యాయేలు గుడారపు మేకు తీసికొని సుత్తె చేతపట్టుకొని** అతనియొద్దకు మెల్లగా వచ్చి అతనికి అలసట చేత గాఢనిద్ర కలిగియుండగా నేలకు దిగునట్లు ఆ మేకును అతని కణతలలో దిగగొట్టగా

***ప్రభువు కు విరోధం గా వాడబడుచున్న మేకు:***

1. *దేవుడు ఎన్ను కున్న వ్యక్తిని బంధించుటకు వాడబడిన మేకు:*

   ***Judges(న్యాయాధిపతులు) 16:14***

   అంతట **ఆమె మేకుతో దాని దిగగొట్టి** సమ్సోనూ, ఫిలిష్తీయులు నీ మీద పడుచున్నారని అతనితో చెప్పినప్పుడు అతడు నిద్రమేలు కొని మగ్గపు మేకును నేతను ఊడదీసికొని పోయెను.

*2. విగ్రహాలను నిలబెట్టుటకు వాడబడిన మేకులు:*

***Jeremiah(యిర్మీయా) 10:4*** వెండి బంగారములచేత పనివారు దానిని అలంకరింతురు, **అది కదలక యుండునట్లు మేకులు పెట్టి సుత్తెలతో బిగగొట్టి దాని నిలుపుదురు.**

***Conclusion:***

*యేసయ్య సిలువ త్యాగం ద్వారా చేసిన గొప్ప కార్యము:*

*i.* *Colossians(కొలొస్సయులకు) 2:14* **దేవుడు వ్రాతరూపకమైన ఆజ్ఞలవలన మనమీద ఋణముగాను మనకు విరోధముగాను నుండిన పత్రమును మేకులతో సిలువకు కొట్టి**, దానిమీది చేవ్రాతను తుడిచివేసి,మనకు అడ్డములేకుండ దానిని ఎత్తి వేసి మన అపరాధములన్నిటిని క్షమించి, ఆయనతో కూడా మిమ్మును జీవింపజేసెను.

*ii.* *జ్ఞానుల మాటలు – మేకులతో పోల్చబడ్డాయి:*

*Ecclesiastes(ప్రసంగి) 12:11* **జ్ఞానులు చెప్పు మాటలు ములుకోలలవలెను చక్కగా కూర్చబడి బిగగొట్టబడిన మేకులవలెను ఉన్నవి**; అవి ఒక్క కాపరివలన అంగీకరింపబడినట్టున్నవి.

***Warning:***

***Isaiah(యెషయా గ్రంథము) 22:25*** సైన్యములకధిపతియగు యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు **ఆ దినమున దిట్టమైన చోట స్థిరపరచబడిన ఆ మేకు ఊడదీయబడి** తెగ వేయబడి పడును దానిమీదనున్న భారము నాశనమగును ఈలాగు జరుగునని యెహోవా సెలవిచ్చియున్నాడు.

***ప్రభువు కొరకు వాడబడే మేకుగా ఉన్నావా..?***

***ప్రభువు కు విరోధం గా వాడబడుచున్న మేకుగా ఉన్నావా…?***

***పరిశీలించుకో!***